

కామారెడ్డిలోని శారదాదేవి ఆలయంలో అమ్మవారు



సంకష్టహర గణపతి ఆలయంలో అమ్మవారి అలంకరణ



పోతిరెడ్డిపల్లి తండాలో అమ్మవారి మండపం వద్ద చండీయాగం నిర్వహిస్తున్న భక్తులు



కామారెడ్డి పెద్దమ్మ ఆలయంలో యజ్ఞం చేస్తున్న పండితులు



మేఘా గ్రామంలోని మండపం వద్ద భిక్ష చేస్తున్న మాలధారులు



ఎల్లారెడ్డిలో కన్యకాపరమేశ్వరీ అమ్మవారి పల్లకీ సేవలో భక్తులు

# నవదుర్గా నమోస్తుతే

## జిల్లాలో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

కామారెడ్డి/సదాశివనగర్/ పిట్లం/తాడ్వాయి/ డోంగ్లీ, అక్టోబర్ 22: జిల్లాలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో ఆదివాం యజ్ఞం నిర్వహించారు. భక్తులు సమర్పించిన ఒడి బియ్యంతో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. హౌసింగ్‌బోర్డు కాలనీలోని శారదాదేవి ఆలయం, సంకష్టహర గణపతి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ముదిరాజ్ సంఘ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సదాశివనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద అన్నదానం ఏర్పాటుచేశారు. అమ్మవారికి మాలధారులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెసరి సాయిలు, వీడీసీ చైర్మన్ కుమ్మరి రాజన్న, ఎంపీటీసీ బీరయ్య, నరేశ్, విండో చైర్మన్ కమలాకర్ రావు, చంద్రశేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో రైతు యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత మండపం వద్ద మహిళలు దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి తండాలో దుర్గాదేవి మండపం వద్ద నిర్వాహకుడు తేజస్వామి ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించారు. హలావత్ కిషన్ కుటుంబ సమేతంగా చండీయాగంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విగ్రహ దాత ఉడుగుల నర్సింహులు, ఉడుగుల బాబి తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి మండలంలోని సంతాయిపేట, దేమికలాన్, ఎండ్రియాల్, తాడ్వాయిలో నెలకొల్పిన దుర్గామాత మండపాల వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులు భక్తుల కోసం అన్నదానం ఏర్పాటుచేశారు. పలు దుర్గామాత మండపాల వద్ద యువతీ యువకులు దాండియా ఆడుతూ సందడి చేశారు.

డోంగ్లీ మండలంలోని మొఘా గ్రామంలో దుర్గామాత మండపం వద్ద మాలధారులకు భిక్ష ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాలధారులతో పాటు యువకులు రవికిరణ్ పాటిల్, బాబూరావు పాటిల్, సుధాకర్ పాటిల్, కపిల్ మంటిగే, నాగ్‌నాథ్ మంటిగే తదితరులు పాల్గొన్నారు.



వాసవీ మాత అమ్మవారి రథం



అడ్లూర్ ఎల్లారెడ్డిలో రైతు యువజన సంఘం ఆధ్వర్యంలో దీపారాధన చేస్తున్న మహిళలు

## ఘనంగా వాసవీ మాత శోభాయాత్ర

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 22: ఎల్లారెడ్డి పట్టణంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ శోభాయాత్రను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక వైశ్యభవన్ నుంచి అందంగా అలంకరించిన రథంపై అమ్మవారి చిత్రపటాన్ని ఉంచి ఊరేగించారు. శోభాయాత్రలో పట్టణానికి చెందిన మహిళలు, యువకులు, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు. డైలీ మార్కెట్, గాంధీచౌక్ మీదుగా పోచమ్మ ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. పోచమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి గాంధీచౌక్, శివాజీచౌక్‌ల మీదుగా వైశ్యభవన్‌కు చేరుకున్నది. ర్యాలీ ఆద్యంతం అమ్మవారి డీజే పాటలపై మహిళలు, బాలికలు, యువకులు కోలాటాలు, నృత్యాలు చేసి సందడి చేశారు. అమ్మవారి రథానికి అడుగడుగునా హారతులిచ్చి, పూజలు నిర్వహించారు. వైశ్య సంఘం అధ్యక్షుడు ముత్యపు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి ఓర విఠల్, కోశాధికారి ఉప్పల సంతోష్‌కుమార్, ముప్పిడి హరినారాయణ, సిద్ది చక్రధర్, నంగునూరి శ్రీనివాస్, గౌత నాగరాజు, డాక్టర్ మారుతీరావు, యంసాని సుధాకర్, పడిగెల హరిప్రసాద్, పడిగెల హన్మాండ్లు, మాశెట్టి కృష్ణమూర్తి, వెటర్నరీ రాము, ముత్యపు వీరేశ లింగం, కాపర్తి కిషన్, మహిళా వైశ్యసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో అమ్మవారి శోభాయాత్రలో కోలాటమాడుతున్న భక్తులు